# బయాలజీ

1. మానవుని విసర్జక పదార్థంలో అతి ముఖ్య మూలకం?
ఎ) ఫాస్ఫరస్ బి) నత్రజని
సి) సల్ఫర్ డి) కార్బన్

2. బౌమన్స్ గుళికలు అనే నిర్మాణాలు ఏ అవయవంలో ఉంటాయి?
ఎ) కాలేయం బి) మూత్రపిండం
సి) చర్మం డి) మెదడు

3. నెఫ్రోసిస్ అనే వ్యాధి ఏ అవయవానికి సంబంధించింది?
ఎ) చర్మం బి) కాలేయం
సి) మూత్రపిండం డి) మెదడు

4. కింది వాటిలో విసర్జక వ్యవస్థకు సంబంధించిన అవయవాలు?
ఎ) మూత్రపిండాలు బి) జ్వాలాకణాలు
సి) వృక్కాలు డి) పైవన్నీ

5. శరీరంలో యూరియా తయారయ్యే అవయవం?
ఎ) మూత్రపిండాలు బి) కాలేయం
సి) చర్మం డి) క్లోమం

6. ప్రొటీన్‌ల్లో ఉండే అతి ముఖ్య మూలకం?
ఎ) ఫాస్ఫరస్ బి) నైట్రోజన్
సి) సల్ఫర్ డి) ఐరన్

7. శరీరంలో ఏ పదార్థాల జీవక్రియవల్ల యూరియా తయారవుతుంది?
ఎ) పిండి బి) ప్రోటీన్‌లు
సి) కొవ్వులు డి) పైవన్నీ

8. ఏ అవయవాల పనితీరు లోపించడం వల్ల రక్తంలో యూరియా శాతం పెరుగుతుంది?
ఎ) మెదడు బి) ఊపిరితిత్తులు
సి) మూత్రపిండాలు డి) క్లోమం

9. మూత్రం ద్వారా గ్లూకోజ్ బయటకు రావడం ఏ వ్యాధి లక్షణం?
ఎ) డయాబిటిస్ మిల్లిటస్
బి) డయాబిటిస్ ఇన్సిపిడస్
సి) విటిలిగో డి) క్యాన్సర్

SAKSHI

10. జాండిస్ (పచ్చకామెర్లు) వ్యాధిలో మూత్రం పసుపు రంగులో ఉండటానికి కారణం?

ఎ) మూత్రంలో గ్లూకోజ్ ఉండటం

బి) మూత్రంలో యూరియా ఎక్కువగా ఉండటం

సి) మూత్రంలో పైత్యరస వర్ణకాలు ఎక్కువగా ఉండటం

డి) మూత్రంలో ఐరన్ ఉండటం

11. హైడ్రో నెఫ్రోసిస్ అనే వ్యాధి ఏ అవయవానికి సంబంధించింది?

ఎ) కాలేయం బి) చర్మం

సి) మెదడు డి) మూత్రపిండం

12. మూత్రపిండాల్లో ఏర్పడే రాళ్లు ఎక్కువగా?

ఎ) సిలికేట్‌లు బి) కాల్షియం ఆక్సలేట్‌లు

సి) సల్ఫేట్‌లు డి) పైవేవీకావు

13. మూత్ర విసర్జనను ప్రేరేపించే పానీయాలు?

ఎ) కాఫీబి) ఆల్కహాల్

సి) టీ డి) పైవన్నీ

14. యాంటీ డైయూరిక్ హార్మోన్ ఏ గ్రంథి నుంచి విడుదలవుతుంది?

ఎ) క్లోమం బి) కాలేయం

సి) మూత్రపిండం డి) పిట్యూటరీ గ్రంథి

15. అతిమూత్ర వ్యాధికి కారణం?

ఎ) వైరస్ బి) మూత్రపిండాల్లో లోపం

సి) హార్మోన్ లోపం డి) కాలేయ లోపం

16. శరీరంలో నీటి శాతాన్ని సమతాస్థితిలో ఉంచడానికి తోడ్పడే అవయవం?

ఎ) కాలేయం బి) క్లోమం

సి) ఊపిరితిత్తులు డి) మూత్రపిండాలు

17. శరీరంలో నీటి శాతాన్ని నియంత్రించే గ్రంథి?

ఎ) థైరాయిడ్ బి) అడ్రినల్

సి) పిట్యూటరీ డి) కాలేయం

18. శరీరంలో నీటి శాతాన్ని నియంత్రించే హార్మోన్?

ఎ) పెరుగుదల హార్మోన్

బి) థైరాక్సిన్ సి) ప్రొలాక్టిన్

డి)యాంటి డైయూరిక్ హార్మోన్

19. కింది వాటిలో విసర్జక అవయవాలు?

ఎ) చర్మం బి) ఊపిరితిత్తులు

సి) మూత్రపిండాలు డి) పైవన్నీ

20. గౌట్ వ్యాధికి కారణం?

ఎ) వైరస్ బి) బ్యాక్టీరియా

సి) మూత్రపిండాలు సరిగా పనిచేయక పోవడం

డి) క్లోమం సరిగా పనిచేయకపోవడం

21. మెనింజెస్ అనే త్వచం కింది వ్యవస్థకు సంబంధించింది?

ఎ) కండరాలు బి) అస్థిపంజరం

సి) మెదడు డి) ఊపిరి తిత్తులు

22. మానవుడి తర్వాత తెలివైన జంతువు?

ఎ) కోతి బి) చింపాంజీ

సి) తిమింగలం డి) డాల్ఫిన్

23. నిస్సిల్ కణికలు ప్రత్యేకంగా ఎక్కడ కనిపిస్తాయి?

ఎ) కండరాలు బి) నాడీకణం

సి) ఎముక డి) చర్మకణం

24. శరీరంలో అతి పొడవైన కణం?

ఎ) కండరం బి) కాలేయ

సి) నాడీ డి) చర్మం

25. శరీరంలో అతి ఎక్కువ ఆక్సిజన్ వినియోగించుకునే అవయవం?

ఎ) కాలేయం బి) గుండె

సి) మెదడు డి) ఎముకలు

26. శరీరంలో ఎక్కువ కొవ్వు ఉండే అవయవం?

ఎ) కాలేయం బి) గుండె

సి) కండరాలు డి) మెదడు

27. శరీర సమతాస్థితి కాపాడే మెదడులోని భాగం?

ఎ) మస్తిష్కం బి) అనుమస్తిష్కం

సి) మజ్జాముఖం డి) హైపోథాలమస్

28. మెదడులో ఆకలి, దాహానికి కేంద్రం?

ఎ) హైపోథాలమస్ బి) మస్తిష్కం

సి) అనుమస్తిష్కం డి) మజ్జాముఖం

29. శరీర ఉష్ణోగ్రతను నియంత్రించే మెదడులోని భాగం?

ఎ) మస్తిష్కం బి) అనుమస్తిష్కం

సి) మజ్జాముఖం డి) హైపోథాలమస్

**30. ఉరి వేసేటప్పుడు ఏ అవయవానికి రక్తం సరఫ రా ఆగిపోవడం వల్ల ఆ వ్యక్తి మరణిస్తాడు?**

ఎ) గుండె బి) కండరాలు

సి) కాలేయం డి) మెదడు

**31. మెదడులో జ్ఞాపకశక్తికి కేంద్రం?**

ఎ) మస్తిష్కం బి) అనుమస్తిష్కం

సి) మజ్జాముఖం డి) ఎపిథాలమస్

**32. కారోట ధమనులు కింది అవయవానికి రక్తాన్ని సరఫరా చేస్తాయి?**

ఎ) గుండె బి) కాలేయం

సి) మెదడు డి) మూత్రపిండాలు

**33. మెదడు, అవయవాలకు మధ్య సంధాన కర్త?**

ఎ) మజ్జాముఖం బి) వెన్నెముక

సి) అనుమస్తిష్కం డి) గుండె

**34. మయలిన్ పొర నిర్మాణం ఏ భాగంలో కనిపిస్తుంది?**

ఎ) కండరాలు బి) ఎముక

సి) మెదడు డి) మూత్రపిండం

**35. గుండె పనితీరు నియంత్రించే మెదడులోని భాగం?**

ఎ) మస్తిష్కం బి) మజ్జాముఖం

సి) అనుమస్తిష్కం డి) వెన్నెముక

**36. డిమెన్షియా అనే అపక్రమ లక్షణం ఏ వ్యవస్థకు సంబంధించింది?**

ఎ) కండరాలు బి) నాడీ వ్యవస్థ

సి) ఎముకలు డి) కాలేయం

**37. కింది వాటిని జతపరచండి**

ఎ) అల్జీమర్స్ 1) వృద్ధాప్యం

బి) మెనింజైటిస్ 2) వైరస్

సి) పోలియో 3) బ్యాక్టీరియా

ఎ) ఎ-1, బి-2, సి-3

బి) ఎ-3, బి-2, సి-1

సి) ఎ-1, బి-3, సి-2

డి) ఎ-2, బి-3, సి-1

38. హంటింగ్‌టన్స్ వ్యాధి ఏ వ్యవస్థకు సంబంధించింది?

ఎ) కండర వ్యవస్థ బి) నాడీవ్యవస్థ

సి) జీర్ణవ్యవస్థ డి) విసర్జక వ్యవస్థ

39. హ్రస్వదృష్టి లోపాన్ని సరిచేయడానికి ఉపయోగించే కటకం?

ఎ) పుటాకార బి) కుంభాకార

సి) ద్వికుంభాకార డి) స్థూపాకార

40. బాహ్య పరిసరాల్లోని దుమ్ము, ధూళి నుంచి కంటిని రక్షించే పొర?

ఎ) మెనింజెస్ బి) కంజెక్టైవా

సి) ప్లూరా డి) మయలిన్‌పొర

41. కండ్లకలక (కంజెక్టివైటిస్)కు కారణం?

ఎ) బ్యాక్టీరియా బి) దుమ్ము

సి) వైరస్ డి) శిలీంద్రాలు

42. చిన్నపిల్లల్లో కార్నియా నిర్మాణంలో లోపాల వల్ల కలిగే దృష్టి దోషం?

ఎ) మయోపియా బి) హైపర్ మెట్రోపియా

సి) ఆస్టిగ్మాటిజం డి) ప్రెస్‌బయోపియా

43. గ్లూకోమా అనే వ్యాధి ఏ అవయవానికి సంబంధించింది?

ఎ) కాలేయం బి) క్లోమం

సి) నేత్రం డి) నాలుక

44. ట్రకోమా అనే వ్యాధికి కారణం?

ఎ) బ్యాక్టీరియా బి) వైరస్

సి) దుమ్ము, ధూళి డి) శిలీంద్రాలు

45. కింది వాటిలో నేత్రానికి సంబంధించిన వ్యాధి?

ఎ) డర్మటైటిస్ బి) ట్రకోమా

సి) డయాబిటిస్ డి) పైవేవీకావు

46. ఇంట్రా ఆక్యులార్ లెన్స్ ఏ దృష్టిలోపాన్ని సరిచేయడానికి ఉపయోగిస్తారు?

ఎ) మయోపియా బి) ఆస్టిగ్మాటిజం

సి) క్యాటరాక్ట్ డి) ప్రెస్‌బయోపియా

47. కింది వాటిని జతపరచండి

ఎ) ఆప్తాల్మాలజీ 1) నాడీవ్యవస్థ

బి) హిమటాలజీ 2) రక్తం

సి) మయాలజీ 3) నేత్రం

డి) న్యూరాలజీ4) కండరాలు

ఎ) ఎ–1, బి–2, సి–3, డి–4

బి) ఎ–3, బి–2, సి–4, డి–1

సి) ఎ–2, బి–3, సి–4, డి–1

డి) ఎ–3, బి–2, సి–1, డి–4

## సమాధానాలు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | బి | 2 | బి | 3 | సి | 4 | డి | 5 | బి |
| 6 | బి | 7 | బి | 8 | సి | 9 | ఎ | 10 | సి |
| 11 | డి | 12 | బి | 13 | డి | 14 | డి | 15 | సి |
| 16 | డి | 17 | సి | 18 | డి | 19 | డి | 20 | సి |
| 21 | సి | 22 | డి | 23 | బి | 24 | సి | 25 | సి |
| 26 | డి | 27 | డి | 28 | ఎ | 29 | డి | 30 | డి |
| 31 | ఎ | 32 | సి | 33 | బి | 34 | సి | 35 | బి |
| 36 | బి | 37 | సి | 38 | బి | 39 | ఎ | 40 | బి |
| 41 | సి | 42 | సి | 43 | సి | 44 | బి | 45 | బి |
| 46 | సి | 47 | బి | | | | | | |

SAKSHI